క్లుప్తంగా

ఆదిత్యాలయ అభివృద్ధి పనులకు రూ.లక్ష విరాళం



ఈఓకు విరాళ చెక్ అందజేస్తున్న దాత లక్ష్మణమూర్తి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఫిజియోథెరపీ వైద్యుడు కోరాడ లక్ష్మణమూర్తి, శోభ దంపతులు రూ.లక్ష విరాళ చెక్కును ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్‌కు మంగళవారం అందజేశారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ దాతలకు రథసప్తమి వంటి పర్వదినాల్లో విశిష్ట దర్శనానికి ప్రత్యేక పాసులు జారీ చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి మాజీ సభ్యుడు మండవల్లి రవి పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా పథకాలు



అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న నాయకులు

జి.సిగడాం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని వైఎస్సార్ సీపీ నేత పేడాడ శ్రీరామమూర్తి, ఆనందపురం, దవళపేట సర్పంచులు చిత్తిరి మోహన్, వడిశ మహేశ్వరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆనందపురం సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌరీశంకరరావు, స్వాతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాచర్ల గోపాల్, డిజిటల్ అసిస్టెంట్ వైకుంఠరావు పాల్గొన్నారు.

మెరుగైన సేవలే గృహ సారథుల లక్ష్యం



నియామక పత్రాలు అందిస్తున్న నాయకులు

జి.సిగడాం: ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే గృహ సారథుల లక్ష్యమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకుడు బూరాడ వెంకటరమణ అన్నారు. మంగళవారం దేవరవలస, వెలగాడ, సేతుభీమవరం, జగన్నాథవలస, జాడ, డి.ఆర్.వలస గ్రామ సచివాలయాల పరిధిలో గృహ సారథులను ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, నాయకులు తిరుమరెడ్డి గౌరీశంకరరావు, డోల వెంకటరమణ, బాలి అప్పలసూరి, కుదిరెళ్ల గోవిందరావు, సర్పంచులు తొత్తడి రామారావు, భూపతి సురేష్‌కుమార్, బొల్లా జనార్దనరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న హుండీ కానుకల ఆదాయం రూ.3.14 లక్షలు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ కానుకలను మంగళవారం లెక్కించగా రూ.3,14,101 ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్యామలరావు తెలిపారు. 48 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఓ జి.గురునాథరావు, ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు, వేంకటేశ్వర సేవాదళ సభ్యులు పాల్గొన్నారు.

శక్తిపథ ఆంజనేయునికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న శక్తిపథ ఆంజనేయస్వామి

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని జగన్నాథస్వామి ఆలయంలో శక్తిపథ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యంలో స్వామివారికి అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు. ఫాజుల్‌బాగ్ పేటలోని సంజీవనీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ఈశ్వరశర్మ ఆధ్వర్యంలో పూర్ణఫలాల సమర్పణలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందిస్తుంటే విమర్శలా?



రోడ్లు, కాలువలు ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- మార్కెట్ గొడవలతో నాకు సంబంధం లేదు
- పెద్దమార్కెట్ రహదారుల ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మాన



అందుబాటులోకి వచ్చిన సీసీరోడ్డు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పొట్టిశ్రీరాములు మార్కెట్ అభివృద్ధికి చంద్రబాబు హయాంలో ఒరిగిందేమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని ఎల్బీఎస్ కాలనీలో రూ.15.45 లక్షలు, పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో రూ. 95 లక్షలతో చేపట్టిన రహదారులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పండగ సమీపిస్తున్నందున రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయించి ప్రారంభించామన్నారు. చిన్న చిన్న పనులు మిగిలున్నాయని, అవి కూడా త్వరలో పూర్తవుతాయని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఇక్కడికి అప్పటి సీఎం చంద్రబాబు, మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు వచ్చారని, అయినా ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. తన హయాంలో మార్కెట్‌లో అభివృద్ధి జరుగుతున్నా కొందరు చెడ్డగా ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మార్కెట్లో తగాదాలకూ తనకు సంబంధం లేదని, చెప్పుడు మాటలు నమ్మవద్దని హితవుపలికారు. అందరూ బాగుండాలన్నదే తన అభిమతమని, ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్న విజన్ కూడా ఇదేనని స్పష్టం చేశారు. దోపిడీదారులను నిలువరిస్తూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే విమర్శలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. గతంలో దోపిడీదారుల చెప్పుచేతల్లో వ్యవస్థలు ఉండేవని, సీఎం జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు అందుకున్నాక మునుపటి మాదిరిగా దోపిడీ చేసేందుకు కొన్ని వర్గాలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. అప్పట్లో చంద్రబాబు కన్సల్టెన్సీల పేరిట చంద్రబాబు పార్టీ మనుషులంతా దోచుకున్నారని గుర్తు చేశారు. కార్పొరేషన్ పరిధిలో 24 గంటలూ తాగునీరు, 900 బెడ్లతో రిమ్స్ అభివృద్ధి, నగరంలో పారిశుద్ధ్యం.. ఇవన్నీ ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తండేంవలస వద్ద గార్బేట్ మేనేజ్మెంట్‌కు ప్రాధాన్యమిస్తూ 27 ఎకరాలు సేకరించి ఇచ్చామని, గ్రామస్తులు అప్పట్లో తనపై కోపం చూపించినా చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగానన్న సంతృప్తి మిగిలిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేశు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, సాధు వైకుంఠరావు, కోణార్క్ శ్రీనివాసరావు, అంధవరపు రామారావు, గురుగుబెల్లి లోకనాథం, చల్లా శ్రీనివాసరావు, పొన్నాడ రుషి, డాక్టర్ పైడి మహేశ్వరరావు, మండవిల్లి రవి, అంధవరపు సంతోష్, రమేష్, పైడి రాజారావు, కాంట్రాక్టర్ హారికా ప్రసాద్, గుడ్ల దాము, భాను, జ్యోతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



పొట్టిశ్రీరాములు పెద్దమార్కెట్‌లో విశాల రహదారులు



పాతబస్టాండ్‌లో కొత్త ప్లాట్‌ఫాంపై బస్సులు

ఇంటింటా సంక్షేమ ఫలాలు



నేతేరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- అవినీతి రహిత పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్

లావేరు: అవినీతి రహిత పాలన సీఎం జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం లక్ష్మీపురం సచివాలయం పరిధిలోని నేతేరు, నేదురుపేట, పట్నువానిపేట, రేగపాలెం గ్రామాల్లో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు, అమ్మ ఒడి, రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ,, ఇళ్ల పట్టాలు, సున్నా వడ్డీ రుణాలు తదితర పథకాల లబ్ధిని వివరించారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం జగన్‌మోహనరెడ్డి నవరత్నాలు పేరుతో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొల్లి ఎల్లమ్మ, నేతేరు, పట్నువానిపేట, నేదురుపేట, రేగపాలేం గ్రామాల సీనియర్ నాయకులు కొల్లి ఈశ్వరరావురెడ్డి, కాగితాల కృష్ణారెడ్డి, బాసి తిరుపతిరెడ్డి, బోర రాజారావు, జల్లేపల్లి నారాయణమూర్తి, చాట్ల రమణ, దల్లి రాజారావు, కాగితాల సన్యాసప్పడు, బస్వ రమణ, బోర శ్రీరామ్‌రెడ్డి, జీరు కృష్ణ, జల్లేపల్లి రమేష్, అలుపున రామప్పడురెడ్డి, కొల్లి రమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఏపీ అర్బన్ ఫైనాన్సు డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, బూత్ కమిటీ మండల కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.విశ్వేశ్వరరావు, ఏఓ డి.మహేష్‌నాయుడు, పీఆర్, హౌసింగ్ ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ, పాఠశాలల సందర్శన

లావేరు: నేతేరు, నేదురుపేట గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.



చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

గరిష్ట వేతనం లక్ష్యంగా పనిచేయాలి



పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ చిట్టిరాజు

ఎచ్చెర్ల క్యాంపస్: గరిష్ట వేతనం లక్ష్యంగా ఉపాధి వేతనదారులు పనిచేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. భగీరథపురం పంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులు మంగళవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు, లభిస్తున్న వేతనం, పనులకు హాజరవుతున్న వేతనదారుల సంఖ్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం, మధ్యాహ్నం పనిచేస్తే గరిష్ట వేతనం రూ.257 లభిస్తుందన్నారు. సాంకేతిక సహాయకుల సూచనలు పాటించాన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ పని కల్పించాలని సూచించారు. గరిష్ట వేతనం వస్తున్న గ్రామాల ప్రణాళికను అన్ని ప్రాంతాల్లో అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో శోభాదేవి, ఈసీ నారాయణమ్మ, టీఏ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



ధ్యానం చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని జెడ్పీ వెనుక ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం ధ్యానంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ ధ్యానం చేస్తే కలిగే లాభాలను వివరించారు. ధ్యాన విద్యార్థి ప్రాజెక్టు కింద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకాశరావు, శివ, బిందుమాదవి, తవిటిబాబు, ప్రిన్సిపల్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు శిక్షణ



జూమ్ శిక్షణలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

శ్రీకాకుళం రూరల్: ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సెర్ప్ కార్య నిర్వాహక సభ్యులు మహిళా సంఘాలకు సూచించారు. శ్రీకాకుళం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మహిళా సమాఖ్య సంఘాల సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ సంఘాల ఓబీ మెంబర్స్‌కు విధులు, బాధ్యతలు, పుస్తక నిర్వహణ పద్ధతి, సంఘాల గ్రేడింగ్, మొబైల్ బుకింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

వర్సిటీ భవనాల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న వీసీ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉన్న పరిపాలన భవనం త్వరితగతిన పూర్తిచేయాలని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ఆదేశించారు. కేంద్ర ప్రజా పనుల విభాగం నిర్మిస్తున్న రూ. 25 కోట్ల భవనం పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట సీపీడబ్ల్యూడీ ఇంజినీరింగ్ అధికారులు మోహన్‌కృష్ణ, వర్సిటీ ఇంజినీర్ అజిత్‌కుమార్ ఉన్నారు.

జేసీఎస్ మండల ఇన్‌చార్జిల నియామకం

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి కార్యకర్తలను స్థానిక నాయకులతో సమన్వయం చేయడానికి జగనన్న సచివాలయ కన్వీనర్లను నియమించినట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. పార్టీలో అత్యంత ప్రభావంతంగా సేవలందించడానికి జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో(జేసీఎస్) ఏర్పాటైనదని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రణస్థలం జేసీఎస్ మండల ఇన్‌చార్జిగా చిల్ల వెంకటరెడ్డి, లావేరుకు మీసాల శ్రీనువాసరావు, ఎచ్చెర్లకు మూగి శ్రీరాములు, జి.సిగడాంకు డోల వెంకటరమణను నియమించినట్లు వెల్లడించారు. వీరికి శిక్షణ ఇచ్చి నిర్దేశిత సమయంలో కార్యక్రమాల నిర్వహణ, సవాళ్ల పరిష్కారం, ప్రచార కార్యక్రమ పర్యవేక్షణ తదితర కార్యక్రమాల్లో వీరి ప్రమేయం ఉండేలా చూస్తామని తెలిపారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ నేతల చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పట్నువానిపేటకు చెందిన టీడీపీ నాయకులు పట్నాన రామప్పడు, పట్నాన కోటేశ్వరరావుతో పాటు నాలుగు కుటుంబాలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

కార్యక్రమంలో నాయకులు కొల్లి ఈశ్వరరావురెడ్డి, కాగితాల కృష్ణారెడ్డి, బాసి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయగణపతికి విశేష అలంకరణ



విజయగణపతికి అలంకరణ

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని విజయగణపతి ఆలయంలో స్వామివారికి మంగళవారం క్షీరాభిషేకాలు జరిగాయి. సంకష్టహర చతుర్థి సందర్భంగా స్వామికి పాలతో అభిషేకాలు చేశారు. అర్చకులు పెంట సూర్యనగేష్‌శర్మ, శ్రీధర్‌శర్మల నేతృత్వంలో ప్రత్యేకంగా అలంకరించారు.

బొలెరో బోల్తా



కేశవరాయునిపురం గెడ్డలో బోల్తా పడిన వాహనం

లావేరు: కేశవరాయునిపురం సమీపంలోని గెడ్డలో సోమవారం అర్ధరాత్రి బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లావేరు మండలం లావేటిపాలెం గ్రామానికి చెందిన నల్ల మురళీ సొంతంగా బొలేరో వాహనం కొనుక్కొని అద్దెకు తిప్పుతున్నాడు. సోమవారం రాత్రి స్వగ్రామానికి వస్తుండగా కేశవరాయునిపురం వద్ద పెద్ద గెడ్డ రోడ్డు పక్కన అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో మురళీకు స్వల్పగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్య సేవలు అందించారు.

స్ఫూర్తిప్రదాత వివేకానంద

ఎచ్చెర్ల క్యాంపస్: స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నాయకుడు ఎస్.ఈశ్వరరావు అన్నారు. ఎచ్చెర్లలోని గిరిజా ముక్కంటేశ్వర ఆలయం వద్ద పూజారి పెంట సంతోష్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం వివేకానంద జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో హఠకేశ్వర్, వర్సిటీ అధ్యాపకులు కళ్లేపల్లి ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కషాయాల తయారీపై శిక్షణ



శిక్షణ ఇస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం కషాయాల తయారీపై శిక్షణ నిర్వహించారు. పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా కషాయాలను వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్సు పర్సన్ అరుణ రైతులకు సూచించారు. తెగుళ్లు వచ్చిన ప్రారంభంలోనే కషాయం వినియోగిస్తే మంచి ఫలితముంటుందన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని మునసబుపేట గురజాడ విద్యాసంస్థల్లో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువు, హరిదాసు పాటల ఆశీర్వచనాలతో సందడి వాతావరణం నెలకొంది. కళాశాల అధినేత జి.వి.స్వామినాయుడు భోగిమంటలు వెలిగించి విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అంబటి రంగారావు, గురజాడ సంచాలకులు గంట్రెడ్డి సంయుక్త, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, విభాగాధిపతులు వంగా మహేష్, పొన్నాన సీతారాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ కళాశాలలలో..

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని డీసీసీబీ కాలనీలో ఎయిమ్స్ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కోలాటం, డూడూ బసవన్న, గంగిరెద్దులు, రామాయణ ఘట్టం, భారతఘట్టం, మాయల పకీరు, భాగవతం ఘట్టం, ఆంజనేయ పగటి వేషం తదితర సంప్రదాయ కళా ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ వెంకటరమణమూర్తి పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ బాడాన లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ టి.నరసింహమూర్తి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు



నియామక పత్రాలు అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: వలంటీర్లు పారదర్శకంగా పని చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని కొండములగాం, నారువ, కొవ్వాడ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులను భర్తీ చేసి నియామక పత్రాలు మంగళవారం పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఎంపీడీఓ వి.ధనుంజయరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మైలపల్లి కామరాజు, మహంతి చినరామినాయుడు, గొర్లె అప్పలనాయుడు, బడి రాంబాబు, మింది శ్రీనివాసరావు, లంకలపల్లి శంకర్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మనబడి నాడు–నేడు పనుల్లో నిబంధనలకు విరుద్ధంగా సంతబొమ్మాళి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు కారి ఊర్మిల మంగళవారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు ఫిర్యాదు చేశారు. పక్క పంచాయతీకి చెందిన వారితో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు.

జేసీఐ గ్రీన్‌సిటీ మహిళా ప్రెసిడెంట్‌గా మణిశర్మ



ప్రమాణస్వీకారం చేస్తున్న మణిశర్మ

శ్రీకాకుళం అర్బన్: జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ (జేసీఐ) శ్రీకాకుళం గ్రీన్‌సిటీ జోన్–4 మహిళా అధ్యక్షురాలిగా పి.మణిశర్మ నూతనంగా ఎంపికయ్యారు. జేసీఐ శ్రీకాకుళం గ్రీన్‌సిటీ జెకామ్ చైర్మన్ పాలిశెట్టి మధుబాబు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని ఓ ప్రయివేటు అతిథిగృహంలో మంగళవారం జేసీఐ శ్రీకాకుళం గ్రీన్‌సిటీ మహిళా అధ్యక్షురాలిగా మణిశర్మతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జేసీఐ ఒక సేవారంగమని, ఇందులో సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమన్నారు. ఇటీవలే తలసేమియా బాధితుల కోసం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీఐ ప్రతినిధులు వి.పవన్‌కుమార్, మంగేష్‌కుమార్, భువన, అంధవరపు సంతోష్, సాయిసుధీర్, గుడ్ల మల్లేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, శేఖర్, నగర ప్రముఖులు హారికా ప్రసాద్, కోరాడ హరిగోపాల్, అంబటి రాజ్యలక్ష్మి, నీరజాసుబ్రహ్మణ్యం, జేసీఐ సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమే లక్ష్యం

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా పేదల ఇంటి వద్దకే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారులు యశ్వంత్, హరినాయుడు కోరారు. మంగళవారం వాండ్రంగి గ్రామంలో ఇంటింటా వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు బూరాడ శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ పేడాడ సత్తెరాజు, ఏఎన్‌ఎం అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిమివలసలో పశువైద్య శిబిరం

జి.సిగడాం: నడిమివలసలో మంగళవారం పశు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు, గొర్రెలకు వ్యాక్సినేషన్ వేసి రైతులకు మందులు అందజేశారు. జి.సిగడాం పశు వైద్యాధికారి ఎస్.సుమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్‌కు పండగ కళ



ప్రయాణికులతో రద్దీగా మారిన కాంప్లెక్స్

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్రమైన ఆర్టీసీ కాంప్లెక్స్ మంగళవారం ప్రయాణికులతో కిటకిటలాడింది. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. ఈ నెల 12 నుంచి సెలవులు అయినప్పటికీ ఒకరోజు ముందుగానే విద్యార్థులు లగేజీ బ్యాగులు, సూట్‌కేసులతో బస్సుల కోసం వేచి ఉండటం కనిపించింది.